Inaugural session on 28-09-2018.

శనివారం 29 సెప్టెంబరు 2018 ఈనాడు

# గణితశాస్త్రంపై అవగాహన పెంపొందించండి

**కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే:** గణితశాస్త్రంపై విద్యార్థుల్లో అవగాహనను పెంపొందించాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం అన్నారు. అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని చెప్పారు. కేయూ గణితం విభాగం వారు అధ్యాపకులకు నిర్వహించిన రెండు రోజుల కార్యశాల కార్యక్రమంలో పురుషోత్తం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేయూ గణితవిభాగం అధ్యక్షురాలు డాక్టర్ ఎం. తిరుమలాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పురుషోత్తం మాట్లాడుతూ.. విద్యార్థుల సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని బోధనను కొనసాగించాలని పేర్కొన్నారు. కేయూ సైన్సెస్ డీన్ ఆచార్య ఎం. గంగాధర్‌రెడ్డి ప్రసంగిస్తూ.. బోధన పద్ధతుల్లో అధ్యాపకులు సాంకేతికతను ఉపయోగించాలని చెప్పారు. గణితం సీనియర్ ఆచార్యులు టి.శ్రీనివాస్, ఆచార్య పి.మల్లారెడ్డి, డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్‌లు ప్రసంగిస్తూ.. మారుతున్న కాలానికనుగుణంగా బోధన పద్ధతుల్లో మార్పు చేసుకోవాలని వివరించారు. ఈ శిబిరంలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థంగా ఉపయోగించాలని అన్నారు. తిరుమలాదేవి మాట్లాడుతూ.. లినియర్ అల్జీబ్రా, రియల్ ఎనాలసిస్, ఆల్జీబ్రాలో రెండు రోజులపాటు తరగతులను బోధిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగం అధ్యాపకులు డాక్టర్ సుమతి ఉమ మహేశ్వరి, ఎం.సోమయ్య, భారవీశర్మ, సౌజన్య హరిప్రియ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పురుషోత్తం, పక్కన అధికారులు



హాజరైన అధ్యాపకులు

Valedictory Session on 29-09-2018.

III

# మారుతున్న విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించండి




అధ్యాపకులకు సూచిస్తున్న వీసీ సాయన్న

**కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే:** గణిత రంగంలో త్వరగా మారుతున్న విజ్ఞానాన్ని అధ్యాపకులు, విద్యార్థులకు అందించాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్. సాయన్న అన్నారు. కాలానికి అనుగుణంగా తమ పరిజ్ఞానాన్ని ఉన్నతీకరించుకోవాలని ఉద్బోధించారు. డిగ్రీ, పీజీ కళాశాలల గణిత అధ్యాపకులకు నిర్వహించిన రెండు రోజుల కార్యశాల శిబిరం శనివారం రాత్రి ముగిసింది. గణిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి విభాగం అధిపతి డాక్టర్ ఎం.తిరుమలాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసంగిస్తూ అధ్యాపకులు ఈ శిబిరంలో నేర్చుకున్న అంశాలను తరగతిలో బోధించాలని చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితం విశ్రాంత ఆచార్యులు కె.సత్యనారాయణ, కేయూ గణితం ఆచార్యులు టి.శ్రీనివాస్, ఆచార్య పి.మల్లారెడ్డిలు మాట్లాడుతూ గణితంలో మార్పులు చేసిన సిలబస్‌లోని అంశాలపై వివరించారు. కొత్త సిలబస్ విధానంలో బోధన పద్ధతులపై అవగాహన కల్పించడం కోసం ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ ఎం.తిరుమలాదేవి చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ టి.సుమతి ఉమామహేశ్వరి, డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, డాక్టర్ కె.సోమయ్య, డాక్టర్ సౌజన్య, డాక్టర్ నాగయ్య, డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

Scanned with CamScanner